# సత్తుపల్లి అభివృద్ధి చెందాలంటే సండ్ర గెలవాలి





సత్తుపల్లి: 7వ వార్డులో సండ్ర సతీమణి మహాలక్ష్మి ,4వ వార్డులో ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ మట్టా ప్రసాద్, సత్తుపల్లి రూరల్: యాతాలకుంటలో డీసీసీబీ డైరెక్టర్ పుల్లారావు, కార్యకర్తలు

సత్తుపల్లి టౌన్, నవంబర్ 28: సత్తుపల్లి పట్టణంతోపాటు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే సత్తుపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్యను గెలిపించాలని ఆత్మచైర్మన్ వనమా వాసు కోరారు. పట్టణంలో మంగళవారం ఈవీఎం నమూనా తీసుకువెళ్లి ఇంటింటికి వెళ్లి ప్రజలకు ఓటు హక్కును వినియోగించుకునే పద్ధతిని వివరించి ఓట్లు అభ్యర్థించారు. ఈవీఎం మిషన్‌లో 5వ నెంబరు కారు గుర్తుపై ఓటేయాలని ఓటర్లకు సూచించారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలతో పాటు సండ్ర నియోజకవర్గంలో ఐదు మండలాలకు చెందిన మ్యానిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

**సత్తుపల్లిలో..**

సత్తుపల్లి, నవంబర్ 28: సత్తుపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య గెలుపు కోరుతూ మంగళవారం 4వ వార్డులో కౌన్సిలర్ మట్టా ప్రసాద్, 7వ వార్డులో సండ్ర సతీమణి మహాలక్ష్మి, 8వ వార్డులో కౌన్సిలర్ చాంద్‌పాషా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మ్యానిపెస్టోను వార్డుల్లో ప్రజలకు అందిస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తున్న సండ్రకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బుడేన్, చంద్రశేఖర్, మిద్దె శ్రీను, జిన్ని, మదీనా బాషా, తడికమళ్ల ప్రకాశ్‌రావు, రాజేశ్వరి, భవానీ పాల్గొన్నారు.




సత్తుపల్లి టౌన్: ప్రచారం చేస్తున్న ఆత్మచైర్మన్ వనమా వాసు, తల్లాడలో నాయకులు, కార్యకర్తలు

**యాతాలకుంటలో..**

సత్తుపల్లి రూరల్, నవంబర్ 28: సండ్ర వెంకటవీరయ్య గెలుపు కోసం మండలంలోని యాతాలకుంటలో డీసీసీబీ డైరెక్టర్ మోదుగు పుల్లారావు, బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మ్యానిఫెస్టో కరపత్రాలు పంచుతూ మోడల్ ఈవీఎం ద్వారా ఓట్లు వేసే పద్ధతిని గ్రామస్తులకు వివరించారు. సండ్రకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామస్తులు మరియమ్మ, రామస్వామి, రాము, రమాదేవి, నాగార్జున, సుహాసిని, నాగేశ్వరరావు, నాగరాజు, శిరీష, సుకుమార్, రసూల్, ఝాన్సీ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**వేంసూరులో..**

వేంసూరు, నవంబర్ 28: సండ్ర వెంకటవీరయ్య గెలుపు కోరుతూ వేంసూరు, వైఎస్ బంజర గ్రామాల్లో గడపగడపకు బీఆర్ఎస్ శ్రేణులు ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుపై ఓటు వేసి సండ్రను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో ఎంపీటీసీ నాయుడు వెంకటేశ్వరరావు, నాయకులు జాబిశెట్టి కోటేశ్వరరావు, నాయుడు గోపాలస్వామి, చక్రధర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**మండాలపాడులో..**

పెనుబల్లి, నవంబర్ 28: మండలంలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో ప్రజలు ఇంటింటికి తిరుగుతూ బ్యాలెట్ నమూనాలను చూపుతూ కారు గుర్తుపై ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్యను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

**తల్లాడలో..**

తల్లాడ, నవంబర్ 28: సండ్ర గెలుపు కోరుతూ బీఆర్ఎస్ నాయకులు మండలంలో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికెళ్లి కారు గుర్తుపై ఓటు వేసి సండ్రను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అభివృద్ధే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తున్న సండ్ర గెలుపు నియోజకవర్గానికి అవసరమని బీఆర్ఎస్ నాయకులు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి అన్నారు. కార్యక్రమాల్లో నాయకులు దూపాటి భద్రరాజు, జీవీ ఆర్, దగ్గుల శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.






సత్తుపల్లి: 8వ వార్డులో కౌన్సిలర్ చాంద్‌పాషా, వేంసూరులో బీఆర్ఎస్ నాయకులు, పెనుబల్లి: మండాలపాడులో బ్యాలెట్ నమూనా చూపిస్తున్న కార్యకర్తలు, వేంసూరు: వైఎస్ బంజరలో..

## ఎన్నికలకు సర్వం సిద్ధం

### ఎన్నికల రిటర్నింగ్ అధికారి అశోక చక్రవర్తి

సత్తుపల్లి, నవంబర్ 28: ఈ నెల 30న జరిగే శాసనసభ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి అశోక చక్రవర్తి తెలిపారు. మంగళవారం సత్తుపల్లిలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో 292 పోలింగ్ బూత్‌లకు గాను 292 మంది పీవోలు, 292 మంది ఏపీవోలు, 876 మంది ఎన్నికల సిబ్బంది విధుల్లో ఉంటారని తెలిపారు. 27 రూట్ల ద్వారా ఈ ఎన్నికల ఏర్పాట్లను పరిశీలిస్తున్న తెలిపారు. ఇప్పటికే ప్రతి ఇంటికి పోలింగ్ స్లిప్‌లతో పాటు ఎన్నికల సంఘం ప్రత్యేకంగా రూపొందించిన సూచనలు, ఓటర్ గైడ్ అవగాహన కరపత్రాలను పంపిణీ చేశామని పేర్కొన్నారు. నియోజకవర్గంలో 2,43,118 మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోనున్నారన్నారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు మంగళవారం సాయంత్రం 5 గంటల నుంచి 144 సెక్షన్ అమలులో ఉంటుందని, రాజకీయ నాయకులు, ఓటర్లు గుమికూడవద్దని, అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల్లో ఓటుహక్కును వినియోగించుకోవడం పౌరుల బాధ్యత అని, ప్రతిఒక్కరూ తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని ఆయన సూచించారు. సత్తుపల్లి మండలంలో 64,259ఓటర్లు, వేంసూరులో 36,463, పెనుబల్లిలో 43,174, కల్లూరులో 53,475, తల్లాడలో 45,747 ఓటర్లు ఉన్నారు. మొత్తం 2,43,118 మంది ఓటర్లు ఈ నెల 30న తమ ఓటుహక్కును వినియోగించుకోనున్నారు.

## మిర్చి తోట ధ్వంసం

ఇల్లెందు రూరల్, నవంబర్ 28: గుర్తు తెలియని దుండగులు మిర్చి తోటను ధ్వంసం చేసిన ఘటన మండలంలో చోటు చేసుకున్నది. మండలంలోని వీరాపురం గ్రామానికి చెందిన బానోత్ రాందాస్‌కు చెందిన ఎకరన్నర పొలంలో మిర్చి పంటను వేశాడు. సోమవారం అర్ధరాత్రి కొంత మంది గుర్తు తెలియని దుండగులు పొలంలోకి వచ్చి మిర్చి పంటను ధ్వంసం చేశారు. సుమారు రూ.4 లక్షల మేర పంట నష్టం జరిగిందని బాధితుడు రాందాస్ పేర్కొన్నాడు. మిర్చి తోటను ధ్వంసచేసిన దుండగులను కఠిన చర్యలు తీసుకోవాలని బాధితుడు అధికారులను కోరాడు. ఈ విషయంపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశానని తెలిపాడు.

## ఐక్యతకు చిరునామా బయ్యారం వాసులు



మాట్లాడుతున్న మమత మెడికల్ కళాశాల సెక్రటరీ పువ్వాడ జయశ్రీ

ఖమ్మం వ్యవసాయం, నవంబర్ 28: ఐక్యత, ధైర్యసాహసాలకు మారుపేరు బయ్యారం వాసులని మమత కళాశాల సెక్రటరీ పువ్వాడ జయశ్రీ అన్నారు. మంగళవారం సాయంత్రం నగరంలోని సిటీ ఫంక్షన్ హాల్‌లో ఖమ్మంలో నివాసముంటున్న బయ్యారం వాసుల కార్తీక వన సమారాధన మహోత్సవం యార్లగడ్డ హనుమంతరావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి టీవీ పుల్లంరాజు సమన్వయ కర్తగా వ్యవహరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పువ్వాడ జయశ్రీ హాజరై మాట్లాడారు. కార్తీక వనసామారాదన అంటే కులాల వారిగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. కానీ అందుకు భిన్నంగా నగరంలో నివసిస్తున్న బయ్యారం వాసులు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. బయ్యారం వాసిగా నాకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. వివిధ రంగాల్లో స్థిరపడిన వ్యక్తులు ఏకతాటిపైకి వచ్చి కార్తీక వనసామారాధన జరుపుకోవడం చాల సంతోషంగా ఉందన్నారు. గత కొద్ది సంవత్సరాలుగా ఖమ్మం నగరం ఇంతింతై వటుదింతై అన్నట్టుగా ప్రగతి పథంలో దూసుకపోతుందున్నారు. ఈ అభివృద్ధి ఇదే తరహాలో కొనసాగాలంటే మరోమారు మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో బయ్యారం వాసులు రామానుజం, సుధారాణి, వెంకటనర్సయ్య, రామాచారి, గొల్లపల్లి రత్నం తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ రాజ్యాన్ని సృష్టించింది సీఎం కేసీఆర్

- 15ఏళ్లుగా అందరికీ అందుబాటులో ఉన్నా.. ఆదరించండి
- సత్తుపల్లి కేంద్రంగా జిల్లాను సాధిస్తా..
- విలేకరుల సమావేశంలో సండ్ర వెంకటవీరయ్య



మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య

సత్తుపల్లి టౌన్, నవంబర్ 28: తెలంగాణ వచ్చాక తెలంగాణను సాధించిన ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో సంక్షేమ రాజ్యాన్ని సృష్టించారని సత్తుపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య అన్నారు. ఎన్నికల ప్రచారం ముగింపు సందర్భంగా పట్టణంలోని నాల్గోవ వార్డు కౌన్సిలర్ మట్టా ప్రసాద్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో ఎక్కడాలేని విధంగా అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చారన్నారు. రైతుబంధు, రైతుబీమా, దళితబంధు, వృద్ధాప్య, వితంతు పింఛన్లు దేశంలో ఎక్కడాలేని విధంగా కేసీఆర్ అమలు పరుస్తున్నారన్నారు. అదేవిధంగా సత్తుపల్లి నియోజకవర్గంలో గత 15 ఏళ్లుగా ఎటువంటి అవినీతి అరాచక కార్యక్రమాలు చేపట్టకుండా సత్తుపల్లి ప్రజలతో మమేకమైన తనను నాల్గోవసారి కూడా గెలిపించాలని ఆయన కోరారు. తాను గెలిస్తే ఒక్క ఎమ్మెల్యేనే ఉంటానని, కాంగ్రెస్ అభ్యర్థి గెలిస్తే వీధికో ఎమ్మెల్యే తయారవుతారని విమర్శించారు. గత 15 ఏళ్లుగా అభివృద్ధికి చిరునామాగా సత్తుపల్లి ప్రాంతాన్ని తీర్చిదిద్దానని చెప్పారు. రాబోయే రోజుల్లో సత్తుపల్లి నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా చేసే బాధ్యత తనదన్నారు. రాజ్యసభ సభ్యుడు బండి పార్థసారథిరెడ్డి సహకారంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు రూపకల్పన చేశానని తెలిపారు. నియోజకవర్గంలో కొత్త మండలాలు తీసుకురావడంతో పాటు సత్తుపల్లిని జిల్లా కేంద్రంగా ముఖ్యమంత్రి సహకారంతో తాను తీసుకురాగలుగుతానని ఆశాభావం వ్యక్తం చేశారు. అనేకమంది అనేక దుష్ప్రచారాలు చేస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని అయినప్పటికీ ప్రజలు బీఆర్ఎస్ అభ్యర్థులైన తనవైపే ఉన్నారనే విషయం సోమవారం జరిగిన రోడ్‌షో ద్వారా అర్ధమైందని తెలిపారు. జూదాలు, బెట్టింగ్‌లు సంస్కృతిని తీసుకువచ్చే వారిని నమ్మవద్దని అభివృద్ధి చేసే వారిని ఆదరించాలని సండ్ర కోరారు. ముఖ్యంగా సత్తుపల్లి ప్రశాంతతను నాశనం చేసే దుష్టశక్తులను తిప్పికొట్టి 30వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో మొదటి ఈవీఎంలోని 5వ నెంబర్ కారు గుర్తుపై ఓటువేసి గెలిపించాలని సండ్ర అభ్యర్థించారు. సమావేశంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, బీఆర్ఎస్ యువజన జిల్లా అధ్యక్షుడు చింతనిప్పు కృష్ణచైతన్య, నాల్గోవవార్డు కౌన్సిలర్ మట్టా ప్రసాద్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రఫీ, వలీ, మిద్దె శ్రీను, పర్వతనేని వేణు, శివ తదితరులు పాల్గొన్నారు.